# కరెంట్ అఫైర్స్

## జాతీయం

**1.** కింది అంశాల్లో సరైనవి ఏవి?

ఎ) భారత తొలి సాయుధ దళాల ప్రత్యేక కార్యాచరణ విభాగం (AFSOD - ఆర్మ్‌డ్ ఫోర్సెస్ స్పెషల్ ఆపరేషన్స్ డివిజన్) మొదటి అధిపతిగా మేజర్ జనరల్ ఏకే ధింగ్రా నియమితులయ్యారు.

బి) ఇప్పటివరకు త్రివిధ దళాల్లోని మెరికల్లాంటి కమాండోలు ఎవరికి వారుగా ఉన్నారు. ఇకమీదట వీరంతా కలిసి 'ఏఎఫ్ఎస్ఓడీ' పేరిట విధులు నిర్వర్తిస్తారు. దేశ భద్రతపై తీవ్ర ప్రభావం చూపించే ప్రమాదాలు తలెత్తినప్పుడు తక్షణం రంగంలోకి దిగుతారు.

సి) సైన్యంలో పారాచూట్ రెజిమెంట్, నౌకాదళంలో మార్కోస్, వైమానిక దళంలో గరుడ్ పేరిట ప్రత్యేక కమాండో విభాగాలు పని చేస్తున్నాయి. వీటన్నింటినీ 'ఏఎఫ్ఎస్ఓడీ' పేరిట ఒకటిగా కలపడం ఇదే తొలిసారి.

డి) 2016లో సైన్యం నిర్వహించిన తొలి సర్జికల్ స్ట్రైక్స్ తర్వాత త్రివిధ దళాల కమాండోలతో కలిసి ప్రత్యేక కార్యాచరణ దళం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. తాజాగా ఇది కార్యరూపం దాల్చింది. ఈ విభాగంలో మూడు వేల మంది సుశిక్షితులైన కమాండోలు ఉంటారు.

1) ఎ, బి మాత్రమే 2) ఎ, బి, సి మాత్రమే
3) ఎ, బి, డి మాత్రమే 4) అన్నీ

**2.** గొలుసు దొంగల (చెయిన్ స్నాచర్లు)కు పదేళ్ల వరకు జైలుశిక్ష విధించేలా ఏ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన బిల్లుకు రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆమోదముద్ర వేశారు? (గొలుసు దొంగతనాలకు పాల్పడే వారిపై దేశవ్యాప్తంగా భారత శిక్షాస్మృతి - ఐపీసీలోని సెక్షన్ 379 కింద అభియోగాలు నమోదు చేస్తారు. దేశంలోని మిగతా ప్రాంతాల్లో గొలుసు దొంగలకు గరిష్ఠంగా మూడేళ్ల జైలుశిక్ష అమల్లో ఉంది.)

1) గుజరాత్ 2) ఉత్తర్‌ప్రదేశ్ 3) మహారాష్ట్ర 4) మధ్యప్రదేశ్

**3.** 16వ లోక్‌సభ రద్దయిన నేపథ్యంలో రాజ్యసభలో ఇప్పటివరకు ఆమోదం లభించని ఏ బిల్లు రద్దయింది? (లోక్‌సభ ఎన్నికల ప్రక్రియ ముగియడంతో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ 2019 మే 25న దిగువ సభను రద్దు చేశారు. రాజ్యసభలో ప్రవేశపెట్టిన బిల్లులు అక్కడ ఆమోదం లభించక పెండింగ్‌లో ఉంటే, లోక్‌సభ రద్దయినా ఆ బిల్లులు రద్దు కావు. కానీ లోక్‌సభ రద్దయినప్పుడు లోక్‌సభలో ఆమోదం పొంది, రాజ్యసభలో పెండింగ్‌లో ఉన్న బిల్లులు రద్దవుతాయి.)

1) పౌరసత్వ బిల్లు 2) ట్రిపుల్ తలాక్ బిల్లు
3) మహిళా రిజర్వేషన్ బిల్లు 4) 1, 2

**సమాధానాలు: 1-4; 2-1; 3-4.**

## అంతర్జాతీయం

**1.** భారత్ కొన్ని ఉత్పత్తుల దిగుమతులపై పరిమితికి మించి సుంకాలు విధిస్తుందని 2019 మే లో ఏ దేశం ప్రపంచ వాణిజ్య సంస్థ (WTO)ను ఆశ్రయించింది?

1) జపాన్ 2) పాకిస్థాన్ 3) నేపాల్ 4) అన్నీ

**2.** ఏ దేశానికి చెందిన చమురు క్షేత్రాలు, విదేశాలకు ముడిచమురును సరఫరా చేసే ప్రధాన పైప్‌లైన్ 'ఈస్ట్ - వెస్ట్ పైప్‌లైన్'పై 2019 మే లో యెమెన్ హూథీ తిరుగుబాటుదారులు డ్రోన్‌లతో దాడిచేశారు? (ఈ దేశం తన మిత్ర దేశాలతో కలిసి గత నాలుగేళ్లుగా చేసిన యుద్ధ నేరాలకు ప్రతీకారంగానే ఈ దాడులు చేసినట్లు యెమెన్ హూథీ తిరుగుబాటుదారులు ప్రకటించారు.)

1) సౌదీ అరేబియా 2) కువైట్ 3) అల్జీరియా 4) ఇరాన్

**3.** పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థను సంక్షోభం నుంచి గట్టెక్కించేందుకుగాను సుదీర్ఘ చర్చల అనంతరం కఠినమైన ఆంక్షలతో ఆ దేశానికి ఎంత మొత్తాన్ని రుణంగా ఇచ్చేందుకు అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎమ్ఎఫ్) అంగీకరించింది? (పాకిస్థాన్ కరెన్సీ ప్రకారం డాలరు విలువ సుమారు 148 రూపాయలు. 1950 జులై 11న ఐఎమ్ఎఫ్‌లో సభ్యదేశంగా చేరిన పాకిస్థాన్ దాని నుంచి ఆర్థిక సాయం పొందడం ఇది 22వ సారి.)

1) 600 కోట్ల డాలర్లు  2) 800 కోట్ల డాలర్లు
3) 1000 కోట్ల డాలర్లు  4) 1200 కోట్ల డాలర్లు

**4.** 2019 మే 14 నుంచి 25 వరకు ఫ్రాన్స్‌లో నిర్వహించిన 72వ కేన్స్ చలన చిత్రోత్సవంలో డైరెక్టర్స్ ఫోర్ట్ నైట్ విభాగంలో ప్రదర్శించిన 'ది ఆర్ఫనేజ్' చిత్రం ఏ దేశానికి చెందింది? (ఈ దేశ రాజధానిలో బాలీవుడ్ చిత్రాలను ప్రదర్శించే ఓ థియేటర్‌లో బ్లాక్ టికెట్లు అమ్మే ఓ పదిహేనేళ్ల కుర్రాడి కథతో 'ది ఆర్ఫనేజ్' తెరకెక్కింది. షహర్‌బను సదత్ అనే దర్శకురాలు ఈ చిత్రాన్ని తెరకెక్కించారు.)

1) పాకిస్థాన్  2) అఫ్గానిస్థాన్  3) యూఏఈ  4) సౌదీ అరేబియా

**5.** ప్రపంచ తీర్మానాలకు అనుగుణంగా అంతర్జాతీయ కొలమానాల విధానంలోని ఏడు ప్రాథమిక యూనిట్లలోని కిలో, ఆంపియర్, కెల్విన్, మోల్‌లను ప్రపంచవ్యాప్తంగా ఏ రోజున నవీకరించారు? (మన దేశం కూడా ఇదే రోజు నుంచి ఈ కొత్త ప్రామాణికాలను అనుసరించడానికి నిర్ణయించింది. 1889 నుంచి వందకు పైగా దేశాలు మెట్రిక్ వ్యవస్థ - ఎస్ఐను అనుసరిస్తున్నాయి. సెకను, మీటరు, క్యాండెలా అనే మరో మూడు ప్రాథమిక యూనిట్లలో తాజాగా ఎలాంటి మార్పులు చేయలేదు.)

1) 2019 మే 16  2) 2019 మే 18  3) 2019 మే 20  4) 2019 మే 22

సమాధానాలు: **1-1; 2-1; 3-1; 4-2; 5-3.**

## రాష్ట్రీయం

**1.** ఇండస్ట్రియల్ డిజైన్లను ప్రోత్సహించాలన్న లక్ష్యంతో రెండేళ్లకోసారి నిర్వహించే వరల్డ్ డిజైన్ అసెంబ్లీ - 2019 సదస్సును అక్టోబరు 11, 12 తేదీల్లో దేశంలోనే తొలిసారిగా ఏ నగరంలో నిర్వహించనున్నారు? (వరల్డ్ డిజైన్ ఆర్గనైజేషన్ - డబ్ల్యూడీఓ ఈ కార్యక్రమాన్ని 'హ్యూమనైజింగ్ డిజైన్' నినాదంతో నిర్వహించనుంది.)

1) విశాఖపట్నం  2) బెంగళూరు  3) హైదరాబాద్  4) చెన్నై

**2.** తెలంగాణలో మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనిచేసే కూలీలకు చెల్లించే రోజువారీ కనీస వేతనాన్ని రూ. 205 నుంచి ఎంతకు పెంచుతూ రాష్ట్రప్రభుత్వం నిర్ణయం తీసుకుంది? (అన్‌స్కిల్ మ్యానువల్ టాస్క్ పనుల కోసం ఉద్దేశించిన రూరల్ స్టాండర్డ్ షెడ్యూల్ ఆఫ్ రేట్స్ - ఆర్ఎస్ఎస్ఆర్ కింద పెంచిన వేతనం 2019 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వచ్చింది.)

1) రూ. 211  2) రూ. 215  3) రూ. 221  4) రూ. 225

**3.** ఏ నగరంలోని 'ది మెట్రోపాలిటన్ మ్యూజియం ఆఫ్ ఆర్ట్ (ది మెట్)' 150వ వార్షికోత్సవం సందర్భంగా 2020లో అక్కడ నిర్వహించనున్న అంతర్జాతీయ ప్రదర్శనకు దిల్లీలోని నేషనల్ మ్యూజియం తెలంగాణకు చెందిన ప్రఖ్యాత ఫణిగిరి శిల్పాన్ని ఎంపిక చేసింది? (దేశంలోనే గొప్ప బౌద్ధ స్తూపమున్న ప్రాంతాల్లో ఒకటిగా వెలుగొందుతున్న సూర్యాపేట జిల్లా ఫణిగిరిలో లభించిన క్రీ.శ రెండో శతాబ్దం నాటి ఈ సున్నపురాయి శిల్పంపై బుద్ధుడి జీవితాన్ని మూడు ఘట్టాలుగా విభజిస్తూ అద్భుతంగా చెక్కారు.)

1) పారిస్  2) న్యూయార్క్  3) మాస్కో  4) బెర్లిన్

**4.** ఇటీవల జరిగిన ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికల్లో అత్యధికంగా 90,110 ఓట్ల మెజార్టీతో ఎవరు గెలుపొందారు? (ఆంధ్రప్రదేశ్ లోక్‌సభ స్థానాలకు సంబంధించి అత్యధికంగా 3,80,976 ఓట్ల మెజార్టీతో కడప స్థానం నుంచి వైఎస్ అవినాష్ రెడ్డి గెలుపొందారు.)

1) అన్నారాంబాబు, గిద్దలూరు  2) కిలివేటి సంజీవయ్య, సుళ్లూరుపేట
3) వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి, పులివెందుల  4) సూర్యనారాయణ రెడ్డి, అనపర్తి

5. కింది అంశాల్లో సరైనవి ఏవి?

ఎ) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వృద్ధాప్య పెన్షన్ పొందడానికి గరిష్ఠ వయో పరిమితిని 65 నుంచి 60 ఏళ్లకు తగ్గించింది.

బి) వృద్ధులు, వితంతువులు, గీతకార్మికులు, మత్స్యకారులు, ఒంటరి మహిళలకు ఇచ్చే పెన్షన్‌ను రాష్ట్ర ప్రభుత్వం రూ. 2000 నుంచి రూ. 2,250 కి పెంచింది.

సి) వికలాంగులకు ఇచ్చే పెన్షన్‌ను రూ. 2 వేల నుంచి రూ. 3 వేలకు పెంచింది.

డి) డయాలసిస్ రోగులకు నెలకు ఇస్తున్న రూ. 3,500ను రాష్ట్ర ప్రభుత్వం రూ. 10 వేలకు పెంచింది. అన్ని రకాల పెన్షన్ల పెంపు జూన్ నుంచి అమల్లోకి రాగా, జులై 1 నుంచి పంపిణీ చేయనున్నారు.

1) ఎ మాత్రమే 2) ఎ, బి మాత్రమే

3) ఎ, బి, సి మాత్రమే 4) పైవన్నీ

సమాధానాలు: **1-3; 2-1; 3-2; 4-3; 5-4.**

## ఇతరాలు

1. భారత ఫుట్‌బాల్ జట్టు ప్రధాన కోచ్‌గా నియమితులైన ఇగోర్ స్టిమాచ్ ఏ దేశస్థుడు?

1) అర్జెంటీనా 2) క్రొయేషియా 3) జర్మనీ 4) పోర్చుగల్

2. 'పేమెంట్ అండ్ సెటిల్‌మెంట్ సిస్టమ్స్ ఇన్ ఇండియా 2019 - 21' దార్శనిక పత్రాన్ని ఏ సంస్థ విడుదల చేసింది?

1) ప్రపంచ బ్యాంకు భారత విభాగం 2) భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్‌బీఐ)

3) రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 4) నీతి ఆయోగ్

3. ఆఫ్రాసియా బ్యాంక్, పరిశోధక సంస్థ న్యూ వరల్డ్ వెల్త్‌లు రూపొందించిన గ్లోబల్ వెల్త్ మైగ్రేషన్ రివ్యూ (జీడబ్ల్యుఎమ్ఆర్) - 2019 నివేదిక ప్రకారం 2018లో ధనవంతులు దేశం వీడి వెళ్లిన దేశాల్లో తొలి మూడు స్థానాల్లో ఉన్న దేశాల సరైన వరుసక్రమం ఏది?

1) భారత్, చైనా, రష్యా 2) రష్యా, చైనా, భారత్

3) చైనా, భారత్, రష్యా 4) చైనా, రష్యా, భారత్

4. లైట్ స్పోర్ట్స్ ఎయిర్‌క్రాఫ్ట్ (ఎల్ఎస్ఏ)లో ఒంటరిగా ప్రయాణిస్తూ అట్లాంటిక్ మహాసముద్రాన్ని దాటిన ప్రపంచ తొలి మహిళగా రికార్డు సృష్టించిన ముంబయికి చెందిన పైలట్ ఎవరు?

1) ఆరోహీ పండిట్ 2) లతా చతుర్వేది 3) శ్వేతా మీనన్ 4) ఇషా సర్నోబత్

5. ఈ ఏడాది ప్రపంచ వృద్ధిరేటు అంచనాను ఓఈసీడీ (ఆర్థిక సహకార, అభివృద్ధి సంస్థ) 3.3 శాతం నుంచి ఎంతకు తగ్గించింది? (అమెరికా - చైనా వాణిజ్య యుద్ధం ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతుందని, తమ వృద్ధి రేటు అంచనా తగ్గింపునకు ఇదే కారణమని పారిస్ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఓఈసీడీ విశ్లేషించింది.)

1) 3.2% 2) 3.1% 3) 3% 4) 2.9%

6. ఇటీవల మరణించిన నిక్కీ లాడా ఏ క్రీడలో ప్రసిద్ధి చెందారు? (ఆస్ట్రియాకు చెందిన 70 ఏళ్ల ఈ క్రీడా దిగ్గజం తన కెరీర్‌లో మూడు సార్లు ప్రపంచ ఛాంపియన్‌షిప్ దక్కించుకున్నాడు.)

1) బ్యాడ్మింటన్ 2) ఫార్ములా వన్ 3) రెజ్లింగ్ 4) స్విమ్మింగ్

సమాధానాలు: **1-2; 2-3; 3-4; 4-1; 5-1; 6-2.**

**రచయిత: సీహెచ్. కృష్ణప్రసాద్**